# వైద్యో నారాయణో హరిః

రచన:
శ్రీ యాదగిరి రెడ్డి

నర్సయ్యకు పల్లెటూరు వైద్యుడుగా బాగా పేరుంది. ఆయుర్వేదములో అల్లోపతి వైద్యంలో అతనికి అతనే సాటి. వాపుల నిట్టే తక్కువచేయగల దిట్ట నర్సయ్య. నర్సయ్య భార్యపేరు సీతమ్మ. అతనికి సేవకురాలుగా అంగరక్షకురాలుగా ప్రాణంలో ప్రాణంగా మెలగేది సీత.

ఎన్నోరోగాలు బాగుచేసిన నర్సయ్యకు తన మందు మీద నమ్మకము కుదరలేదు. తనమందులమీద నమ్మకం లేని నర్సయ్య భార్యను పేటలో పేరున్న డాక్టరు నర్సింగ్ హోమ్‌లో చేర్పించి వచ్చాడు. నర్సయ్య ఇల్లంటే ఓపాక. ప్రక్కన రెండోపాక, అందులో వచ్చిన రోగులుంటారు. నర్సయ్యకుటుంబము రెండు తరాలనుండి నంజు (వాపులకు) వ్యాధులకు ఆ చుట్టుపట్ల పెట్టింది పేరు. ఇంటిముందు ఓ ఈతచెట్టు, దానికి 'మానవసేవయే మాధవసేవ' యని ఓ బోర్డు కట్టబడియుంది. నర్సయ్య జీవితంలాగే ఆబోర్డు ఎండలకు, వానలకు ఆ ఈతచెట్టునే ఆశ్రయించింది. నర్సయ్యతండ్రి ఈవాపులకు చెట్లమందు ఏదో కొండజాతివానివద్ద నేర్చుకొని ప్రజలకు మొదట ఉచితంగానే యిచ్చేవాడు. దానితో వాపులరోగాలు తగ్గడము, దొరది చల్లని చేయని- ఇట్టే ఆప్రాంతమంత ప్రాకిపోయింది. రోజుకు దాదాపు ఏబదిమంది రోగులొచ్చేవారు. 'ఇక యిట్టా అయితే. తనపని కూసినట్లే' పనిపాటలేక వీళ్ళవెంబడి తిరుగుతుంటే, తనగతియని ఆలోచించి నర్సయ్యతండ్రి మందుఖరీదు ఒక్కరూపాయ పెట్టాడు. ఎంతలేదన్నా రోజు ఇరువదిఅయిదు రూపాయలు సంపాదించేవాడు. కాలం గడిచింది, నర్సయ్య తండ్రి పోయాడు. ఇపుడు నర్సయ్య యింటికి ఒక్కడు వస్తే మహా ఎక్కువ.

ఆయుర్వేదముమీద నమ్మకముపోయి, అల్లోపతి సూదులవైద్యులు, M. B. B. S. లు M. D. లు ఎక్కువ కావడం, తన గిరాకి తగ్గటానికి ఒక కారణము అనుకున్నాడు. తను సూదులెందుకు తేగూడదనుకున్నాడు, నర్సయ్య. ఒక 50 పెట్టి ఓ స్టెతస్కోపు సిరంజి, థర్మామీటరు కొన్నాడు. ఈ 5 సంవత్సరాలనుండి సూదులతో చేసినప్రయోగం వచ్చింది. సూదులంటే పడి చచ్చే వాళ్లు కోకొల్లలు.

'పొటాసియం పెర్మాంగనేటు'ను ఎర్రనీళ్లుగా మార్చి టానిక్‌గా మ్యాజిక్ చేయడం నేర్చుకున్నాడు. ఒక్క రూపాయి పొడరుతో ఎన్ని టానిక్కులు చేశాడో, ఎంతమంది కిచ్చాడో లెక్కలేదు. నర్సయ్యకు స్టెతస్కోపుతో రోగులను పరీక్షించడం అంతకన్నా రాదు, అయినా అది మెడమీదలేనిది ఎవరు మందలించరని తెలుసు. ఏదో ఆమధ్య సర్కార్ దావఖానాలో చూస్తుంటే తాను ఈవిధంగానే నేర్చుకున్నాడు. ఈమధ్యనే ఓ ప్యాంట్, బుష్ షర్ట్ ఓ పాత గడియారం కొనుక్కున్నాడు. అవి లేకుంటే అతన్ని పల్లెప్రజలు డాక్టర్ అంటారా? అన్నప్రశ్న ఎదురైంది. పెన్సిలిన్ ఇంజక్షన్ నర్సయ్యగారికి సంజీవిలాంటిది, 'అన్నిరోగాలకు అమృతాంజనమే మందన్నట్లు' నర్సయ్య తనదగ్గర కొచ్చిన ప్రతిరోగికి అదే ఇంజక్షన్ చేయడం ఆనవాయితి అయిపోయింది. దాంతో చాలారోగాలు తగ్గాయి. తగ్గుతాయని నమ్మకంగూడా వుంది. రోజు ప్రొద్దున్నే ఊళ్ళో తిరిగి రోగులకు మందులిచ్చిరావడం అతని దినచర్య. పల్లెలోకిపోవడం పడిశంపట్టిన ప్రతివాళ్ళను చెయ్యిపట్టి చూస్తాడు. 'అబ్బాయికి జ్వరంలాగుందే?ఎవరికి చూపించలేదా?' అంటాడు ఇంటాయనతో. లేదని సమాధానమొస్తే జబ్బేమిటో వివరిస్తాడు, అసలు నాడీజ్ఞానము లేని నర్సయ్య శరీరము వేడిగావుంటే జ్వరం వచ్చినట్టుందే ముక్కునుండి నీరుకారితే పడిశమా? జలుబు, జ్వరం, ఫ్లూ రావచ్చు అంటాడు, నొప్పులున్నాయా, కాళ్లు లాగుతాయా ఇది మూడురోజుల జ్వరంలెండి, ఇదిగో ఈమాత్ర ఇవ్వమంటు ఓ తెల్లమాత్ర యిస్తాడు. ఒక రూపాయ 'బి' కంప్లెక్సును 10 సూదులుగాచేసి 10 రూపాయలు తీసుకోవడం నర్సయ్యకు వెన్నతో పెట్టిన విద్య. ఏం సర్కారు దావాఖానాలో రూపాయి బికంప్లెక్సను 10 సూదులు చేయడంలేదు. అసలందులో మందుంటుందా నీళ్ళైనా? అనుప్రశ్న నర్సయ్యకు ఒక్కొక్కసారి కల్గేది. మందుల దుకాణానికి యిది 50 పైసల కొస్తుంది. కంపెనీవాడు సీసామీద అందమైన లేబిల్, దానిమీద ఓ అట్టపెట్టి యిన్ని అబ్బా! ఒక్క రూపాయికే వస్తాయా! మంచినీళ్లను సీలుచేసి ప్రజలను మోసం చేయడంలేదు కదాయని యనుకునేవాడు. ప్రొద్దున గో

వచ్చిన ఆసామిజ్వరం సాయంత్రానికి తగ్గకపోతే అయ్యగారు ఏదో యిస్తారనీ వానికో సూది ఇవ్వాలెనని వస్తుంటారు.

'చూడరా యిప్పటికే 10 మందికిచ్చి పైసలియ్యక నిండ మునిగా' ఆయుర్వేదమందులేమో గాని ఈ సూదులు సాయింట పుట్టవుగా...

'అవును దొరా, రోగం పుణ్యానికివస్తే మందులు పుణ్యానికి వస్తాయా, ఏదో ఈ ఏడు సావుకారును అడుకొచ్చా' ఓసూది ఇవ్వాలని వస్తాడు. ఇటువంటి కేసులెన్నో వస్తుంటాయి. డబ్బు ఎలారాబట్టాలో నర్సయ్యకు బాగా తెలుసు, బ్యాగు పట్టుకోవడం, చుట్టూ నాల్గు యిండ్లు తిరగడం, తిరిగి నాల్గుడబ్బులు సంపాదించటం అసలు పని. ఈమధ్య చుట్టుపట్టు వైద్యులు ఎక్కువ కావడం నర్సయ్యకు కంటకప్రాయమైంది. రోగుల గుండె మీద అలపెట్టడం.

ఆ వచ్చే చప్పుడేమిటో...ఇంత రక్తం తీసుకోవడం, పగిలిన గాజు పెంకుకు రాచుకోవడము యివన్నీ తనకు మలేరియా వచ్చినపుడు చూచినపనులే. ఇంకో డాక్టరు కనుక మందిచ్చి కేసు ఒప్పుకుంటే నిమిషాలమీద దాని నెగులకొట్టగల సామర్థ్యుడు. 'ఓ! వాడా మొన్ననేగదా రంగమ్మను అన్యాయంగా చంపాడు' వాడిచ్చే మందు అన్ని తక్కువ ధరలేనని చెప్పుతాడు, తను మోసం చేస్తున్నానా? పేదవాళ్ళననిమిమాంస కలుగకపోలేదు. వేలు సంపాదించిన మంత్రాల మారయ్య, సారాకొట్టు రంగమ్మ, పాగాకు భిక్షుపతి, పేటలో పెద్ద డాక్టరు, వీళ్ళందరినిగూర్చి ఆలోచించినపుడు తను ఏమాత్రం ధగా చేయడంలేదని గుండెమీద చేయివేసుకొని చెప్పగలడు నర్సయ్య.

తనప్రాణం సీతి. అదొచ్చి సీతిపోతే, తన పాతబట్టలు కట్టేదెవరు? బట్టలు ఉతికేది, వండిపెట్టేది, ఈరోజు పేటకు పోకపోతే తన సీతిగతి ఏమిగాను. ప్రక్కనుండి గంటలచప్పుడు వినిపించింది, అమ్మయ్యా నాసీతి బ్రతుకద్ది, ఆశ పేరాశ ఏదో కేసు వస్తుంది, బండివాళ్ళకు కనబడకుండ యిదివరకే ఆయన మందులకొట్టం (నర్సింగ్ హోం)లో చేరిన రంగయ్య, మారయ్య, పేరమ్మకు అందరికి పొట్లాల మందులిచ్చి వస్తున్నాడు. ఆ పొట్లాలకిటుకు రంగయ్యకే తెలుసు. ఎన్నో రోండ్లు తను చేస్తున్న సేవ, ఎండు ఆముదము ఆకు, గంగిరేగుచెక్క ముఖ్యంగా వాము పొడంపోసి 10 కిలోలు దంచేసాడు. 'చార్మినార్ సిగరెట్టులో లాటు బెటులో ఏదో కలుపుతారని నర్సయ్య నమ్మకము. అలాగే తన కొట్టుకపాకుములో ఏదో పసరు పిండేవాడు. బండిమీదనుండి దింపుకొస్తున్న రోగికి సాయంగా వెళ్ళాడు. నర్సయ్యవచ్చి తన స్టూలుమీద కూర్చున్నాడు. సెతస్కోపు చెవులకు తగిలించుకున్నాడు. అటునిటు జరిగేవరకు ప్యాంటుకు మేకు గుచ్చుకుంది. ఆఁ! ఇటు పండబెట్టండి.

ఏ ఊరు? 'మామిడాలండి!'

రోగివెంట తల్లిదండ్రు లిద్దరొచ్చారు. రోగము అందరికి తెల్సిందే. రోగి శరీరం బాగా వాచియుంది. కాళ్ళు పొట్ట బాగా ఉబ్బాయి, 'రాత్రినుండి మూత్రం బంద్ అంది' ఆమాటని ఆమె యేడుస్తుంది, చెయ్యి పట్టుకున్నాడు. ముఖము చిట్లించాడు. నోరు తెరువమన్నాడు. తల్లిదండ్రులిద్దరు ఏమిచేస్తాడోనని ఆత్రంగా చూస్తున్నారు. మాలబద్ధకం కదూ, మూత్రంకూడ బందయిందా?

తల వూపారు. 'ఏమో దొర మీచేతుల్లో పెడుతున్నాము, ఒక్కగా నొక్కకొడుకు. మాయదారి రోగము' మళ్ళీ ఆమెకళ్ళకు నీళ్లొచ్చాయి. నీపేరే మన్నావు? 'అయ్యా రంగదాసు' ఎన్నాళ్ళయింది? 'దొరా ఏదో నెలరోజు లయింది.'

'రోగాన్ని యింత ముదురబెట్టి నాదగరకు తెస్తారు, తెచ్చిన తెల్లవారే తెల్లవారే తగ్గలేదని గోల, ఐనా రోగం చాలా ముదిరిపోయింది' ఖచ్చితంగా అన్నాడు. డబ్బు ఎక్కువ ఎలా రాబట్టాలో నర్సయ్యకు బాగా తెలుసు, 'ఇదివరకే కన్న గణ్యేలి కాళ్ళు పట్టుకున్నారు, తమ దయ.'

'అయితే మందులు వ్రాసిస్తా తెచ్చుకోండి' ఓ 50 రూపాయలు అవుతుంది, 'స్వామి ఎదో పేదోళ్ళము, మీరడిగినంతా యిస్తాము. యిపుడిదిగో ఈ ముప్ఫయి తీసుకోండి' బొడ్లోనుండి రూపాయలు తీసాడు.

నర్సయ్యముఖం వికసించింది. డబ్బులు జేబులో పెట్టుకున్నాడు. ఓ ఇంజక్షను చేశాడు. ఓ 5 సోడా పెంటు గోలీలిచ్చాడు. ఇదిగో రంగదాసు నేను మందులకు పేటకు పోతున్నా, రేపుగానిరాను, ఈగోలీలు గంటకో టివ్వు.

సంచి సర్దుకొని నర్సయ్య బస్సెక్కాడు. అమ్మయ్య అనుకుంటూ, డా॥ గోపాలం దగ్గరకుపోయాడు. సీత మంచముమీద మూల్గుతూంది. నర్సయ్యను చూడగానే గోపాలం డాక్టరు 'వచ్చావా నర్సయ్య ఏదో నమ్మకముని కనుకుంటే యిన్నిరోజులానయ్యా, ఎన్ని గొట్టంగోలీలు

(తరువాయి 26వ పేజీలో)

న్నావు. వెంటనే బయలుదేరు. ట్రయిన్‌కి వేళయింది. సరళకీసంగతి నే చెపుతాలే అంటూ భాస్కర్ రామూకి సూటుకేసు సర్ది అందించాడు.

రామూని ట్రయినెక్కించి ఇంటిముఖం పట్టాడు భాస్కర్. పాపం రామూ తండ్రికి ఎలా వుంటుందో, రాము అమాయకుడు వాడిని ఆ దేవుడే రక్షించుగాక అని మనస్సులో ప్రార్థించాడు.

ట్రయిన్ దిగి రాము సరాసరి ఇంటికి వచ్చాడు. తండ్రి మృత్యుముఖంలో వున్నాడు. చుట్టూ అప్పులవాళ్ళు యమభటుల్లా నిల్చున్నారు. తండ్రినిచూసి రాము బావురుమన్నాడు. తండ్రిముఖం కన్నీటిప్రవాహం ఐంది. కొడుక్కేదో చెప్పబోయాడు, మాట పెగిలిరాలేదు. చివరకు ఏవో పొడిమాటలన్నాడు. అవి తన ప్రాణంలాగే గాల్లో కొట్టుకుపోయాయి.

అప్పుచేసి నాన్న తన్ను ఎం. బి. బి. ఎస్. చదివించడంచేత, అప్పులవాళ్లు వున్న ఆస్తిని పంచుకుపోయారు. జరిగిందంతా తెల్పుతూ భాస్కర్‌కి లెటర్ రాసేడు. రిప్లయి వచ్చింది. అది భాస్కర్ రాసిందికాదు. సరళ తన సానుభూతి తెల్పుతూ రాసింది. చివరన తనకు పెండ్లి నిశ్చయించినారని, తన చదువు మధ్యలో ఆగిపోతుందని రాసింది. త్వరగా తన్ను కలుసుకోమని అడ్రసిచ్చింది.

రాము ఆర్థికస్తోమతి లేనివాడు కాబట్టి బయలుదేరడం లేటయింది. సరళను కలుసుకోవాలని ఆతృతతో ట్రయిన్ దిగి కాలినడకను బయలుదేరాడు. మార్గంలో అక్కడక్కడ చీకటిగావుంది. రెండు కార్లు రయ్యిమనివచ్చి 'ఢీ'కొన్నాయి. మధ్య రాము కెవ్వుమన్నాడు. చుట్టూ జనం మూగేరు. కొందరు సానుభూతివచనాలు పలికేరు, కొందరు డ్రైవర్లను దుయ్యబట్టేరు.

భాస్కర్ అటుగా ఎందుకో వచ్చేడు. జనం మూగిన చోటకువచ్చి చూసాడు. తనకు 'షాక్' తగిలినట్లయింది. రక్తపు మడుగులో రాముముఖం స్పష్టంగా కనిపించింది. అవునమ్మకంలేదు రామే యితడు. తన బెంచ్‌మేటు, క్లాసుమేటు, ఆఖరుకు 'రూం' మేటయిన తన ప్రాణస్నేహితుడగు రామే ఈ నిర్భాగ్యుడు. తన కేమీ పాలుపోలేదు. దైవానికి రాముపై ఇంతకక్ష ఎందుకు. రామూ నూరేళ్లు యింతటితోనే నిండిపోవాలా? ఈ ప్రశ్నలకు సమాధానం దొరకలేదు. కాని తనకు దొరికిందల్లా, చిన్నతనంలో తాను చదువుకున్న నీతిపద్యం.

అది 'ధరఖల్వాటు డొకడు సూర్యకర సంతప్త ప్రధానాంగుడై........
దైవోపహతుడు పోవుకడకు పోవున్ గదా యాపదల్'

భాస్కర్ కళ్ళంట రెండు నెత్తురుచుక్కలు రాలాయి.

---

(6వ పేజీ తరువాయి)

కొనుకొచ్చా.' 'అదికాదు డాక్టరుగారూ! ఏదో అవస్యమైంది. ఇదిగో ఈ 20 రూపాయలు తీసుకోండి' డబ్బులు చూసేసరికి డాక్టరుగారు నిలబడియున్న నర్సయ్యను కూర్చోమని కుర్చీ చూపించాడు.

'ఇదిగో నర్సయ్యా నీభార్యకు చాలా రక్తహీనత వున్నది. ప్రొటీన్సు, విటమిన్సు వాడాలి. ఈరోజుల్లో మందులధరలు నీకు తెలుసారయే' నర్సయ్యదగ్గర కిరాయిపోను ఇంకా 8 రూపాయలున్నాయి, 'డాక్టరుగారు ఇప్పటికి ఇది తీసుకోండి' మళ్ళీ ఎల్లుండివస్తాను. 'సరే వెళ్ళిరండి'–డాక్టరు 25 రూపాయలు జేబులో పెట్టుకున్నాడు. నర్సయ్య భార్యనుచూచి మందలించి బయటపడ్డాడు. ఆకల రోగి ఎలావున్నాడో మాత్రం బందైంది ఇప్పుడైనా ఒక మంచి ఇంజక్షను ఇవ్వకపోతే–మూడే రూపాయలున్నాయి మాత్రం వచ్చేమందు సీసాకు కనీసం 5 రూపాయలు కావాలి. మందులకొట్టువాన్ని ఉద్దెర అడుగుదామని వెళ్ళాడు. 'అయ్యా స్వామి దయచేశారా, తమరికి 'తా' ఆపది యిచ్చివెళ్ళండి' మందులకొట్టువాడు గట్టిగా అన్నాడు. 'ఈసారి ఈ ఒక్కసీసా యివ్వండి, అంతా ఎల్లుండి చెల్లిస్తాను' ఆ! మనదగ్గర అదంతా ఏమిలేదు. ఏడాదినుంచి యిదిగో, అదిగో...ఒరే రంగా జేబులో ఏమన్నా వున్నదేమో చూడరా?'

నర్సయ్యప్రాణం నిలువునపోయింది. తనే 3 రూ. తీసియిచ్చాడు. నర్సయ్య గ్రుడ్లలో నీల్లు తిరిగాయి. 'బస్ కిరాయిలేదు, ఎట్లా నడిచిపోవాలి. 10 మైళ్లు నడవాలి. రోగి ఏవిధంగా ఉన్నాడోనని బాధపడ్డాడు. కోడి కూసేసరికి ఊరి పొలిమేరకొచ్చాడు. ఊరిలో ఏడ్పు చప్పుడు వినిపిస్తుంది. నర్సయ్య నీరైపోయాడు. అయితే రోగి...రోగి...చచ్చిపోయాడన్న నర్సయ్య ఊరిబయట వాగులో ఇసుకలో తలపట్టుక కూలబడ్డాడు తెల్లటి నీళ్లలో చేపపిల్ల తళుక్కున మెరుస్తున్నాయి. దూరంగా నక్కలు అరుస్తున్నాయి. ఎక్కడో గుడ్లగూబ కూత వినిపించింది.

Edted and Published by A. N. Ragavachar, No. 6-B. Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St. Madras-1